# మోడల్ పేపర్ - 3

# తెలుగు పేపర్-2(B)

సమయం: గం.2:45 ని            మార్కులు: 40

**పార్ట్ - A & B**

**పార్ట్ - A**

I అవగాహన - ప్రతిస్పందన       12 మా

1 అ) ఈ క్రింది వాక్యాలను సంఘటనా వరుసక్రమంలో రాయండి       1×4=4 మా

అ. శ్రీ రాముడి ది శోకాన్ని పోగొట్టే ప్రయత్నం చేశాడు సుగ్రీవుడు

ఆ. శ్రీ రాముడి రాకను గమనించి అగస్త్యుడు శిష్య సమేతంగా ఎదురు వెళ్ళాడు.

ఇ. దగ్గరగా వస్తున్న మారుతిని చూసి రావణునిగా అనుమానించింది సీత

ఈ. మిథిలా నగరానికి చేరుకున్నారు. విశ్వామిత్ర రామలక్ష్మణులు

2. క్రింది అపరిచిత పద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి       1×4=4 మా

మాటకు c బ్రాణము సత్యము<br>
కోటకు c బ్రాణంబు సుభట కోటి ధరిత్రిన్<br>
బోటికి c బ్రాణంబు మానము<br>
చీటికి c బ్రాణంబు వ్రాలు సిద్ధము సుమతీ!

ప్రశ్నలు:-

1) మాటకు సత్యము ఎటువంటిది?

2) కోటకు ప్రాణము ఎవరు?

3) మానము ఎవరికి ముఖ్యము?

4) ఈ పద్యం ఆధారంగా ఒక ప్రశ్న రాయండి?

3) క్రింది అ పరిచిత గద్యమును చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.       1/2 ×4 =2మా

బిజ్జలుని కోశాధికారియైన బలదేవ దండనాయకుడు తన కుమార్తె గంగాంబను మాదిరాజు, మాదాంబల కుమారుడూ శివుని వాహనమైన నందీశ్వరుని అవతారమూ అయిన బసవని కిచ్చి పెండ్లి చేయాలని నగరాన్ని అలంకరించమని చెప్పాడు. మణి తోరణాలు, మల్లెపూల తోరణాలు నగరంలో ముందుగా కట్టమని ఆజ్ఞాపించాడు.

ప్రశ్నలు:-

అ) బిజ్జలుని కోశాధికారి ఎవరు?

ఆ) మాదిరాజు, మాదాంబల కుమారుదెవరు?

ఇ) శివుని వాహనము ఎవరు?

ఈ) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

4) క్రింది లేఖను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి $1/2 \times 4 = 2$ మా

పూజ్యులైన నాన్నగారికి,

కర్నూలు,
28-7-2017

నీ కుమారుడు పవన్ రాయులేఖ. నమస్కారములు. మా పాఠశాలలో ఐదవ వార్షికోత్సవము ఈ నెల 30వ తేదీన జరుగుచున్నది. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారిణి శ్రీమతి పి.శైలజ గారు విచ్చేయుచున్నారు. ఎన్నో సాహిత్య క్రీడాకార్యక్రమాలు నిర్వహించారు. బహుమతులు ఇస్తామన్నారు పద్య పోటీలో నాకు ప్రథమ బహుమతి వచ్చింది. ఈ కార్యక్రమం తిలంకించడానికి మీరు తప్పకుండా రాగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు
మీ కుమారుడు,
సి.పవన్,
10 వ తరగతి

చిరునామా:
సి.వెంకటన్న,
శాస్త్రి నగర్,
ప్రొద్దుటూరు,
వైయస్ఆర్ కడప జిల్లా.

ప్రశ్నలు:-

అ) లేఖ రాసిన విద్యార్థి పేరేమి?

ఆ) ఏ పోటిలో బహుమతి వచ్చింది?

ఇ) పవన్ జిల్లా విద్యాధికారి ఎవరు?

ఈ) పై లేఖ ద్వారా ఒక ప్రశ్నకు తయారు చేయండి?

**II** వ్యక్తీకరణ - సృజనాత్మకత:-

(1) కింది ప్రశ్నలకు లఘు సమాధానాలు రాయండి $2 \times 2 = 4$ మా

అ) భరతు దిస్వభావం రాయండి?

ఆ). 'నీ వెంటే నేను వస్తాను' అన్నది సీత. రామునితో అడవులకు దీన్ని బట్టి ఏం తెలుసుకున్నావు.

2) క్రింది ప్రశ్నకు 10 లేక 12 వాక్యాలలో సమాధానం రాయండి $1 \times 4 = 4$మా

అ) భరతుని పాదుకా పట్టాభిషేకం గురించి రాయండి.

(లేక)

రామరావణ యుద్ధాన్ని గురించి రాయండి?

3) క్రింది వానిలో రెండు ప్రశ్నలకు సమాధానములు రాయండి. $5 \times 2 = 10$మా

అ) మీ గ్రామంలో సౌకర్యాలను ఏర్పాటు చేయుమని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాయండి?

ఆ) జాతీయ సమైక్యతను గురించి వ్యాసమును రాయండి?

ఇ) బాలకార్మికులు చదువుకోవలసిన ఆవశ్యకతను గురించి కరపత్రమును తయారు చేయండి.

-- × --

## పార్ట్ - B

సమయం: 30 ని మార్కులు: 10

**I** క్రిందివాటికి సరియైన జవాబులను గుర్తించండి. 1/2 × 20 = 10 మా

1. అక్కడ చూడాకర్ణుడను పరివ్రాజకుడు కలదు. (ఆధునికవచనంలో మార్చండి) ( )
   1. అక్కడ చూడాకర్ణుడనే సన్యాసి ఉన్నాడు. 2. అందు చూడాకర్ణుడున్నాడు.
   3. ఇక్కడ చూడాకర్ణుడనే ముని కలడు. 4. ఏదీ కాదు

2. వ్రతము తప్పి భుజింపంగ నావలను గాదు. (ఆధునికవచనంలో మార్చండి) ( )
   1. వ్రతము తప్పి భుజించుట నా ద్వారా కాదు 2. వ్రతం తప్పి భుజించడం నా వల్ల కాదు
   3. వ్రతము తప్పుట భుజించుట నాతో కాదు 4. ఏదీ కాదు

3. వ్యాసుడు భోజనం చేశాడు. (కర్మణి వాక్యంలోకి మార్చండి) ( )
   1. వ్యాసునిచే భోజనం చేయబడింది 2. వ్యాసుడు భోజనం చేయడు.
   3. వ్యాసుడు భోజనం చేశాడు 4. ఏదీ కాదు

4. స్త్రీలచే ప్రేరణ ఇవ్వబడింది. (కర్త రీ వాక్యంలోకి మార్చండి) ( )
   1. స్త్రీలు ప్రేరణనిచ్చారు 2. స్త్రీలచే ప్రేరణ నిచ్చారు.
   3. స్త్రీలచే ప్రేరణచే ఇచ్చారు. 4. ఏదీ కాదు

5. 'నేను వంటల నిపుణున్ని' అని భీముడు అన్నాడు (పరోక్ష కథనం మార్చండి) ( )
   1. తాను వంటల నిపుణన్ననీ భీముడన్నాడు. 2. నేను వంటలవాన్నని అన్నాడు.
   3. నేను వంటల వాన్ని కాదన్నాడు భీముడు 4. ఏదీ కాదు

6. తనకు లెక్కలు బాగా వచ్చనీ సుశీలన్నది (ప్రత్యక్ష కథనం గుర్తించండి) ( )
   1. నాకు లెక్కలు బాగా వచ్చు అనీ సుశీలన్నది 2. తనకు లెక్కలు రావన్నది.
   3. సుశీలకు లెక్కలు కొద్దిగా వచ్చు అన్నది 4. ఏదీ కాదు

7. రైలు వచ్చింది కాని చుట్టాలు రాలేదు. (ఏ రకమైన వాక్యము ?) ( )
   1. సంశిష్ట వాక్యం 2. సంయుక్త వాక్యం 3. సామాన్య వాక్యం 4. ఏదీ కాదు

8. శ్రీ రాముడు లంకకు వెళ్ళి యుద్ధం చేశాడు. (ఏ రకమైన వాక్యము ?) ( )
   1. సంయుక్త వాక్యం 2. సంశ్లిష్ట వాక్యం 3. సామాన్య వాక్యం 4. ఏదీ కాదు

9. జానకి నిద్రపోతోంది. (దీనికి వ్యతిరేకార్ధక వాక్యం గుర్తించండి) ( )

1. జానకి నిద్ర పోవడం లేదు    2. జానకి నిద్రపోయింది.
3. జానకి నిద్రపోదు    4. ఏదీ కాదు

10. మీరు బాగా చదివితే మంచి మార్కులు వస్తాయి. (ఏ రకమైన వాక్యము ?) ( )

1. శత్రర్థకం    2. చేదర్థకం    3. అప్యర్థకం    4. ఏదీ కాదు

11. మామయ్య రేపు ఊరి నుండి రావచ్చు. (ఏ రకమైన వాక్యము ?) ( )

1. నిషేధార్థకం    2. సందేహార్థకం    3. సంభావనార్థకం    4. ఏదీ కాదు

12. సీత వంటలు బాగా చేయగలదు (ఏ రకమైన వాక్యము ?) ( )

1. ప్రశ్నార్థకం    2. నిషేధార్థకం    3. సామర్థ్యార్థకం    4. ఏదీ కాదు

13. పంటలు పండినా ధరలు లేవు (ఏ రకమైన వాక్యము ?) ( )

1. అప్యర్థకం    2. చేదర్థకం    3. శత్రర్థకం    4. ఏదీ కాదు

14. మీరు లంచం ఇవ్వవద్దు. (ఏ రకమైన వాక్యము ?) ( )

1. సందేహార్థకం    2. ప్రశ్నార్థకం    3. నిషేధార్థకం    4. ఏదీకాదు

15. క్రింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

అ. భగీరథ ప్రయత్నం:– ........................................................
ఆ. ఆగస్త్య భ్రాత:– ..................................................................
ఇ. నీరుకారిపోవు :– ..............................................................

16. క్రింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.

అ. తునాతునకలు:– ........................................................
ఆ. వినయ విధేయతలు:– .................................................
ఇ. కాల క్షేపం :– .............................................................

--x--